31వ రోజు

దేవునితో నడిచే జీవితం

మార్కు 1:35-39

కంఠస్థ వాక్యం – మార్కు 1:35

ఆయన పెందలకడనే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి,
అరణ్యప్రదేశమునకు వెళ్లి, అక్కడ ప్రార్థన చేయుచుండెను.

1. **దేవునికి చోటు ఇవ్వండి**

⇒ "ఆయన పెందలకడనే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి, అరణ్యప్రదేశమునకు వెళ్లి, అక్కడ ప్రార్థన చేయుచుండెను." – **మార్కు 1:35**

⇒ ప్రస్తుతం నా జీవితంలో ఎక్కువ స్థానాన్ని ఆక్రమిస్తున్నది ఏమిటి?

⇒ ప్రతి రోజు నా దృష్టిని మొదటగా ఆకర్షిస్తున్నది ఏమిటి? (దేవుడా? నా ఫోనా? పని? సందేశాలా? ఆందోళనలా? బాధ్యతలా?)

⇒ జీవితం బిజీగా మారినప్పుడు నేను మొదటగా వదిలేసే ఆత్మీయ అలవాటు ఏమిటి? (ప్రార్థనా? దేవుని వాక్యమా? విశ్రాంతా? సహవాసమా? కుటుంబ సమయమా?)

⇒ దేవునికి ఎక్కువ స్థానాన్ని ఇవ్వడానికి నేను తగ్గించాల్సిన ఒక విషయం ఏమిటి?

⇒ దేవునితో ప్రశాంతంగా గడపడానికి నేను కేటాయించగల సమయం మరియు స్థలం ఏమిటి?

⇒ **నా ప్రార్థన:** "తండ్రీ, నా జీవితాన్ని ఇతర విషయాలు నింపకముందే, మీ కోసం సమయము ఇవ్వడం నేర్పించండి."

2. **దేవుడే మీ మార్గాన్ని నిర్దేశించనివ్వండి**

⇒ "సీమోనును అతనితో కూడ నున్నవారును ఆయనను వెదకుచు వెళ్లి ఆయనను కనుగొని,అందరు నిన్ను వెదకుచున్నారని ఆయనతో చెప్పగా" – **మార్కు 1:36,37**

⇒ కానీ యేసు ప్రభువు ఆయన మార్గాన్ని జనసమూహం నిర్ణయించనివ్వలేదు.

⇒ ప్రస్తుతం నా నిర్ణయాలను ఎక్కువగా ప్రభావితం చేస్తున్న స్వరాలు ఏవి?

⇒ నేను ఒక లక్ష్యంతో జీవిస్తున్నానా? లేక ఏది అత్యవసరంగా అనిపిస్తే దానికి స్పందిస్తూ మాత్రమే జీవిస్తున్నానా?

⇒ ఇతరులను నిరాశపరుస్తానేమోనన్న భయంతో నేను ప్రధానంగా ఏదైనా చేస్తున్నానా?

⇒ దేవుడు నన్ను మోయమని అడగని బాధ్యత ఏదైనా నేను మోస్తున్నానా?

⇒ నేను మరింత బలంగా “అవును” చెప్పాల్సిన విషయం ఏమిటి? నేను “కాదు” అని చెప్పాల్సిన విషయం ఏమిటి?

⇒ **నా ప్రార్థన:** “తండ్రీ, ఒత్తిడి, తొందర, ఇతరుల అంచనాల కంటే మీ నడిపింపును స్పష్టంగా వినడానికి నాకు సహాయం చేయండి.”

3. ఒక లక్ష్యముతో తిరిగి ప్రారంభించండి

⇒ యేసు ప్రభువు ఇలా అన్నారు: “ఆయన ఇతర సమీప గ్రామములలోను నేను ప్రకటించునట్లు వెళ్లుదము రండి; యిందునిమిత్తమే గదా నేను బయలుదేరి వచ్చితినని వారితో చెప్పెను.” - మార్కు 1:38

⇒ యేసు ప్రభువు బాధ్యతల నుండి తప్పించుకోవడానికి వెళ్ళిపోలేదు. ఆయన స్పష్టతతో, ఒక లక్ష్యంతో తిరిగి వచ్చారు.

⇒ దేవునితో సమయం గడిపిన తర్వాత, నా చుట్టూ ఉన్న ప్రజలు దేనిని ఎక్కువగా అనుభవించడం ప్రారంభించాలి? (ఓర్పు? శాంతి? దయ? జ్ఞానం? వినయమా? కృపా?)

⇒ నా కుటుంబానికి నా ఉత్తమ సమయం, శక్తి దొరుకుతున్నాయా? లేక మిగిలినదే దొరుకుతోందా?

⇒ మరింత గొప్ప ఉద్దేశ్యంతో నా కుటుంబం, పని, లేదా పరిచర్యను తిరిగి ప్రారంభించడానికి ఏ ఆచరణాత్మక మార్పు నాకు సహాయపడుతుంది?

⇒ నా దినచర్యలో మార్చుకోవలసిన అనారోగ్యకరమైన పద్ధతి ఏదైనా ఉందా?

⇒ **నా ప్రార్థన:** “తండ్రీ, మీ సమాధానం, మీ జ్ఞానం, మీ ఉద్దేశ్యంతో నా జీవితం తిరిగి ప్రారంభించడానికి సహాయము చేయండి.”

గుర్తుంచుకోవాల్సిన మూడు మాటలు:

1. **దేవునికి చోటు ఇవ్వండి**
2. **దేవుడే మీ మార్గాన్ని నిర్దేశించనివ్వండి**
3. **ఒక లక్ష్యముతో తిరిగి ప్రారంభించండి**